సంక్షేమ పథకాల ఘనత కేసీఆర్‌దే

■ బీఆర్ఎస్ నాయకురాలు రమాదేవి

ముథోల్, నవంబర్ 28 : ఇంటింటికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి అన్నారు. ముథోల్‌లోని జీఎం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం కార్యకర్తలు, ప్రజలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్షాల మాటలు విని మోసపోవద్దని సూచించారు. నేను నమ్మిన పార్టీ మోసం చేసినప్పటికీ కేసీఆర్ కన్నబిడ్డలా దగ్గర తీసినట్లు పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు అప్రోజ్ ఖాన్, మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్, మా జీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ పో తన్న యాదవ్, నాయకులు మాణిక్ దాస్, విశ్వంభర్, గోపి, సమీఉల్లాఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవి, ఎంపీటీసీ సరళా శ్రీ నివాస్ గౌడ్, తదితరులున్నారు.

బైంసా: ఓటును అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

మరోసారి అవకాశం ఇవ్వండి

కుంటాల, నవంబర్ 28: కుంటాల మండలంలోని లింమబా (బీ), లింబా (కే) అంబకంటి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరోసారి భారీ మెజార్టీతో విఠల్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. సర్పంచ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ముజిగే ప్రవీణ్, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, లింబా (కే), లింబా (బీ) సర్పంచ్‌లు ఆనంద్ రావు, మల్లేశ్, ఎంపీటీసీ సునంద గిరీష్, ఆత్మ మాజీ చైర్మన్ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గైని సాయి, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమేశ్, శివ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

బీజేపీకి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో కుంటాల ప్యాక్స్ డైరెక్టర్లు ప్రణయ్ రావు, రాందాస్ పటేల్ పార్టీలో చేరారు. పార్టీ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ప్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జారాం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొంతల పోశెట్టి, నాయకులు జుట్టు మహేంధర్, డీ. వెంకటేష్, భోగ లక్ష్మణ్, పెద్దింటి పోశెట్టి, ఫాహిమ్ ఖాన్ ఉన్నారు.

కుభీర్ మండలంలో..

కుభీర్, నవంబర్ 28: కుభీర్‌తో పాటు హల్ద, పల్సి, సిర్పెల్లి(హెచ్) తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ప్రచారం చేశారు. ప్రభుత్వం అందించిన పథకాలను గుర్తు చేశారు. కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కుభీర్‌లో స్థానిక సర్పంచ్ పానాజీ మీరా విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, చిన్నపార్డి దత్తు, గంధం పోశెట్టి, బడా సాయినాథ్, బొప్ప నాగలింగం, సూది రాజన్న, హల్దలో మాజీ సర్పంచ్ కూనింటి దేవేందర్, పల్సిలో డాక్టర్ కే.రాజన్న, సూర్యవంశీ భోజరాం, గంట ఆనంద్, టౌన్ అధ్యక్షుడు బొప్ప నాగలింగం, నాయకులు సూది రాజన్న, ఉప సర్పంచ్ తుకారాం, లక్ష్మణ్, బాబు, బెల్లాల గంగయ్య, పోశెట్టి, లింగన్న, కే.లక్ష్మణ్ ఉన్నారు.

ఆయా మండలాల్లో..

బాసర, నవంబర్ 28 : కారు గుర్తుకు ఓటేసి, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని బాసర సర్పంచ్ డీ లక్ష్మణ్‌రావు అన్నారు. బాసరలోని శారదానగర్, రవీంద్రపూర్ కాలనీల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండలాధ్యక్షుడు కోర్వ శ్యాం, నాయకులు సయ్యద్ అలీ, సుధాకర్‌రావు, షేక్ సలాం, ఫరీద్, బాలరాజ్‌గౌడ్, జ్ఞాని పటేల్, కార్తీక్‌రావు, కృష్ణ, కార్యకర్తలు ఉన్నారు.

తానూర్, నవంబర్ 28: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్‌రెడ్డిని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

లోకేశ్వరం, నవంబర్ 28 : మండలంలోని కనకాపూర్, ధర్మోరా, జోహర్‌పూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. రాజురా గ్రామంలో బైక్ ర్యాలీ తీశారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్‌లు ముత్తాగౌడ్, కపిల్, దిగంబర్, నరేశ్, ఎంపీటీసీ గంగాధర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్, బీఆర్ఎస్ నాయకులు అనిల్, ప్రకాశ్, హరీశ్ పాల్గొన్నారు.

భైంసా, నవంబర్ 28: పట్టణంలోని పలు దుకాణాల్లో, మార్కెట్ ఏరియాలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి విఠల్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఇందులో వాసే, జావీద్, ఐకాన్ గ్రూప్ సభ్యులు తదితరులున్నారు.

నర్సాపూర్(జీ), నవంబర్ 28: అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముథోల్ బీఆర్ఎస్ అభ్యర్థి జీ .విఠల్ రెడ్డి అన్నారు. మండలంలోని బూర్గుపెల్లి గ్రామంలో ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బీఆర్ఎస్ కన్వీనర్ పాపెన్ రాజేశ్వర్,సర్పంచ్ విఠాబాయి, నాయకులు శ్రావణ్, తిమ్మాపూర్ నాయకులు పోతారెడ్డి, అనిల్, అర్జున్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుభీర్: ప్రచారం చేస్తున్న నాయకులు

బాసరం: ప్రచారం చేస్తున్న నాయకులు

స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు

భైంసా, నవంబర్, 28 : ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేసినట్లు ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. మంగళవారం పట్టణంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎన్నికలకు ప్రజలు సహకరించాలని కోరారు. పట్టణ సీఐ ఎల్. శ్రీను, సిబ్బంది ఉన్నారు.

బీజేపీ అభ్యర్థి వ్యాఖ్యలు సరికావు: మున్నూరుకాపు సంఘం నాయకులు

భైంసాటౌన్, నవంబర్, 28: ముథోల్ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు మున్నురుకాపు నాయకులు అన్నారు. పట్టణంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించి రామరావు పటేల్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రామారావు పటేల్ ఆడియో నిజ నిర్ధారణ పరీక్షల కోసం పంపాలని అన్నారు. మున్నూరు కాపులను కించపర్చేలా మాట్లాడిన రామారావుపటేల్‌కు ఓట్ల రూపంలో బుద్ధి చెబుతామన్నారు. మున్నురుకాపుల మధ్య చిచ్చుపెట్టొద్దని హెచ్చరించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ తోట రాము, నాయకులు కిరణ్ కొమ్రెవార్, రాంకుమార్, ప్రవీణ్, రావుల పోశెట్టి, తదితరులున్నారు.

విద్యార్థి మృతిపై సంతాపం

బాసర, నవంబర్ 28 : ఆర్జీయూకేటీ బాసరలో విద్యార్థి ప్రవీణ్‌కుమార్ మృతిపై మంగళవారం ఆర్జీయూకేటీ అధికారులు సంతాపం ప్రకటించారు. పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వీసీ వెంకటరమణ, డైరెక్టర్ సతీశ్ కుమార్, అధ్యాపకులు విద్యార్థి మృతిపై మౌనం పాటించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విద్యార్థి అకాల మరణం కలిచి వేసిందని, చిన్న చిన్న సమస్యలను తీవ్ర సమస్యలుగా భావించి జీవితాన్ని ముగింపు పలకవద్దని వీసీ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అసోసియేట్ డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో అవగాహన

భైంసా, నవంబర్, 28 : పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో మంగళవారం ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ రీజియన్ మేనేజర్ సోలమాన్ రాజు మాట్లాడుతూ సంస్థలో పనిచేసే ఉద్యోగులు సురక్షితమైన ఆరోగ్యానికి కావాల్సిన ఆహారపు అలవాట్లు, చేయాల్సిన శారీరక శ్రమ గురించి వివరించారు. అదేవిధంగా మొలకెత్తిన విత్తనాలు, పండ్లు, పచ్చి కూరగాయల్లో ఉండే విలువైన పోషకాల గురించి వివరించారు. ఇందులో డ్యూటీ రీజియన్ మేనేజర్ ప్రవీణ్ కు మార్, భైంసా డిపో మేనేజర్ అమృత, అసిస్టెంట్ మేనేజర్ శ్రీల త, హెల్త్ వలంటీర్లు అంబాదాస్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఉద్యోగులు, వైద్యులు డా. నగేశ్, డా. ముత్యం రెడ్డి, తదితరులు ఉన్నారు.

జ్యోతి బాపూలే వర్ధంతి

భైంసా, నవంబర్, 28 : పట్టణంలోని ఏపీ నగర్‌లో జ్యోతి బాపూలే వర్ధంతిని బుద్ధిస్ట్ సొసైటీ ఆధ్వర్యం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు ప్రసన్నజిత్ హెమ్లె మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నిం పేందుకు తన జీవితాన్ని ధారబోసిన గొప్పవ్యక్తి జ్యో తిబాపూలే అని అన్నారు. ఆయన ఆశయ సాధన కో సం అన్ని వర్గాలు అంకిత భావంతో ముందుకు సాగాలని కోరారు. సమాజానికి పూలే చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాగరాబాయి, అనితాబాయి, రేఖాబాయి, తదితరులున్నారు.

మూడు గంటలు ఏడ సరిపోద్ది

తానూర్, నవంబర్, 28 : రైతుబంధు పెట్టుబడి రైతుకు కాకుండా కౌలు రైతులకు ఇవ్వొద్దు. వారికి ఇస్తే అనేక సమస్యలు వస్తయి. కాంగ్రెస్ ఎన్నో సమస్యలు సృష్టిస్తున్నది. కాంగ్రెస్ పార్టీ చెబుతున్నట్లు ధరణి తీసేస్తే రైతులకున్న రక్షణ పోతది. గతంలో ఉన్న పాత పద్ధతి వస్తే రైతులు ఆగమయితరు. రెవెన్యూ రికార్డులో కౌలు రైతు పేరు ఎక్కితే నిజమైన రైతుకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకొని రైతుల పేరుపై ఉన్న రికార్డులను మాయం చేయవచ్చు. పోలీస్ స్టేషన్లు కోర్టుల చుట్టూ తిరగాలి. ధరణి ఉంటనే రైతులకు మేలు . రైతు బంధు ధరణి ద్వారానే వస్తుంది. రైతులకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ఉంది. దాన్ని నమ్మను. **-మేకల గంగాధర్, బోల్సా**

కాంగ్రెస్ దుక్కం బంద్..

తానూర్, నవంబర్ 28: రైతుల విషయంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లినయ్. ఈ ఎన్నికల తర్వాత వాళ్ల దుక్కం బందయితది. పట్టదారు రైతులను కాదని కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామనడం అన్యాయం. రైతాంగం కోసం మంచి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను వదులుకోం. రైతులందరూ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలె. ఆ పార్టీని రాష్ట్రంలో అడ్రస్ లేకుండా చేస్తాం. మళ్లీ కేసీఆర్‌కు ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటాం. గతంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు, ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదు. వారి గత పాలనలో రైతులంతా అప్పుల పాలైండ్రు.

-బొమ్మెల్ల రాందాస్, ఝురి(బీ)

రైతులకు భరోసా ఏది..?

దస్తురాబాద్, నవంబర్ 28: గతంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసా ఏది..? పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశమిస్తే మళ్లీ రైతు బతుకు ఆగమవుతుంది. కరెంట్ కోతలు మొదలయితయి. ధరణి తీసేస్తే భూములకు రక్షణ లేకుండా పోతుంది. వాటి విలువ పడిపోతుంది. గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యే అవకాశాలు ఉన్నయి. కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 3 గంటల కరెంట్ ఇస్తమని, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని, ధరణి తీసేస్తమని కాంగ్రెస్ పార్టీ చెప్పడంతో రైతుల్లో ఆందోళన కలిగిస్తుంది. సీఎం కేసీఆర్ వచ్చిన తరువాతే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడింది. దశాబ్దాలుగా వెనుకబడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, విద్యుత్‌ను బాగు చేయడం, ధరణి పోర్టల్‌ను తేవడం,సాగు నీటి వనరులను పెంచడం ద్వారా సీఎం కేసీఆర్ రైతుల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేశారు. **-గడ్డి శంకర్, దేవునిగూడెం**

రంది లేని కరెంటిస్తే రేవంత్‌కు ఏం నొప్పి

కడెం, నవంబర్ 28: ప్రస్తుతం రాష్ట్రంలో 24 గంటల కరంటు ఉంటున్నది. ఇదే కాంగ్రెసోళ్లకు నచ్చుతలేనట్టుంది. గిట్ల కరెంటుంటే మేం మల్లా గెల్వమని కుట్రలు చేస్తున్నరు. వీళ్ల రాజకీయం రైతులకు అన్యాయం చేసేట్లు ఉంది. ప్రభుత్వం రంది లేని కరెంటిస్తే రేవంత్ రెడ్డికి ఎందుకు మండుతుందో అర్థం కావట్లేదు. వాళ్లు గతంలో కరెంటియ్యకుండా, నీళ్లియ్యకుండా, ఎరువులియ్యకుండా రైతులను గోస పెట్టినందుకే కదా మా రైతులంతా కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎంచుకున్నది. కాంగ్రెస్‌కు ఓటేసి మళ్లీ ఆ చీకటి రోజులను తెచ్చుకునే దౌర్భాగ్యపు బతుకులు మాకొద్దు. మీరొద్దు, మీ 3 గంటల కరెంటోద్దు. ఏండ్లుగా మేం పడ్డ గోస చాలు. బీఆర్ఎస్, కేసీఆర్ ప్రభుత్వంతో మాకు రెండు పంటలు పండుతున్నయ్. ఇలాంటి రోజులను కాదని, కాంగ్రెసోళ్ల చీకటి రాజ్యానికి మేము ఓట్లు వెయ్యం. పల్లెల్లో రైతులు కూడా ఇదే డిసైడయ్యిన్రు. వాళ్లు కాంగ్రెస్ కు గట్టిగనే బుద్ధి చెప్పబోతున్నరు.

-గజ్జి ఎర్రన్న, రైతు, పెద్దూర్, కడెం.